# ఇప్పటికి—
# ఎప్పుడేనా మాటవరసకి అంటే—

దే. నా. మూర్తి

★

ఆ నెలలో యిరవయ్యో తారీఖుకే నా దగ్గరున్న డబ్బంతా అయిపోయింది. నాకు అప్పిచ్చే స్నేహితు లెవరూ లేరు. జీతాలొచ్చేవరకూ ఎలా గడపడమా ? అని ఆలోచిస్తూ ఆఫీసునుంచి ఇంటి మార్గం పట్టేను. ఇంట్లో కాఫీగుండ అయిపోయిందని మా ఆవిడ చెప్పిన మాట జ్ఞాపకానికొచ్చింది. ఏమిటి చెయ్యడం అన్నే ఆలోచన పట్టుకుంది. మూడురోజుల క్రిందట మా ఆవిడ పెట్లో డబ్బు చూశేను. దాన్ని బదు లడిగి. జీతాలు రాగానే యిచ్చేద్దామనుకుని గబగబా యిల్లుచేరుకున్నాను.

సావిట్లో మా ఆవిడా, పొరుగింటి సుశీల ఏమిటో మాట్లాడుతూ కూర్చున్నారు.

నేను మా ఆవిడని గదిలోనికి పిలిచి "ఇదుగో, నీ దగ్గర అయిదురూపాయలుంటే యిద్దూ. మళ్లీ జీతాలు రాగానే నీకు మూడురూపాయలు వడ్డీ వేసి ఎనిమిదిరూపాయ లిచ్చేస్తాను" అన్నాను. ఆవిడ పెట్లో డబ్బు నేను చూసేను అని అడిగితే ఆ డబ్బు తనదికాదనీ, ఎవరో దాచడానికి కిచ్చేరనీ అంటుందని ఏమీ యెరగనట్లు అడిగేను.

"మీరు యివ్వనిసొమ్ము నా దగ్గర యెలా వుంటుందండీ ? నేనేమన్నా ఉద్యోగంచేసి ఆర్జిస్తున్నానా ?" అంది తనదగ్గర డబ్బు లేనట్లు.

"నే నొకటంటే నువ్వొకలా అర్థం చేసుకున్నావు. మొన్న పదిరూపాయ లిచ్చేను. అందులో ఏమేనా మిగిలించేవేమోనని..."

"మంచిమాటలు నేర్చుకున్నారండోయ్ ! మీకు తెలియకుండా నే నెప్పుడన్నా సొమ్ము మిగుల్చుకున్నానా ? మొన్న మీరిచ్చిన పది రూపాయలకి మూడురూపాయలు నూనెదానికీ, రెండురూపాయలు పాలవాడికీ, రూపాయ చాకీ దానికీ మిగిలినవేవో చిల్లరఖర్చుల క్రిందా అయిపోయింది. ఇంకా ఆ పదిరూపాయలు కూర్చున్నాయనుకుంటున్నా రేమిటి ?" అంది. నాకు దానిమాటల కాశ్చర్యంవేసింది. పెట్లో డబ్బుంచుకుని నన్నే బుట్టలో పెట్టడానికి ప్రయత్నించుతే ఆశ్చర్యం వేయదూ ? సమంగా ఆ సమయానికి నాకు బలే అయిన ఆలోచన తట్టింది. "నీ దగ్గర ఉన్నాదా అని అడుగుతే అంతకోప మెందుకూ ? నీ దగ్గర లేకపోతే వాళ్ళ సుశీలదగ్గరున్నాదేమో కనుక్కోరాదూ" అన్నాను.

"ఉండండి కనుక్కొనివస్తా" అని అవతలకెళ్ళి మళ్లా వచ్చి "ఆవిడ వాళ్ళింటికి వెళ్ళిపోయింది. నేను వాళ్ళింటికెళ్ళి వస్తాను. మీరు అంతవరకూ వీధిలో ఉండండి, తలుపులన్నీ తెరచివున్నాయి" అని నన్ను వీధిలోనికి పంపి పెరటి త్రోవంట పొరుగింటి కెళ్ళింది. "కట్టుకున్న మొగుడికన్న వెళ్ళాం నమ్మకుండా వుంది. ఏమి కాలం ! మా ఆవిడ ఎంత గడుసుది !" అని నాలో నేనే అనుకుంటున్నా. ఇంతలో మా ఇంట్లో పెట్టె ఎవరో తెరచినట్లు చప్పుడైంది. మరుక్షణంలో మా ఆవిడ ప్రత్యక్షం. "ఇదుగోనండీ అయిదురూపాయలు. పాపం వాళ్ల సుశీలే యిచ్చింది. మళ్లా జీతాలు రాగానే తప్పకుండా యిచ్చెయ్యాలి సుమండీ" అని డబ్బు నా చేతి కిచ్చింది.

"ఓ అలాగే యిచ్చేద్దాం" అని డబ్బు జేబులో వేసుకుని బజారుమార్గం పట్టేను.

మా ఆవిడ ఆడిన నాటకమంతా నాకు స్పష్టంగా బోధపడింది. నాకూ ఒక నాటకం ఆడి మా




ఉబ్బసానికి ఊపిరితిత్తుల వ్యాధులకు పురోహిత్ వారి శ్వాసహారి వాడాలని వైద్యులు చెప్పుతారు. ఇతర మందులచే ఉబ్బస వ్యాధి త్వరగా కుదర్చవచ్చుననుట అబద్ధము. అవి వ్యాధిని నిర్మూలించక లక్షణాలను అణచిపెట్టి మరింత జాస్తిఅగునట్లు చేస్తాయి.

పురోహిత్ వారి శ్వాసహారి శాశ్వతంగా వ్యాధిని కుదుర్చును. మీరు సుఖంగా నిద్రపోతారు. సుఖంగా భోజనం చేస్తారు. బాగా అరిగించుకుంటారు. క్రమముగా ఆరోగ్యం బాగుపడుతుంది. మీ ఊపిరితిత్తులు బలపడును. ఉబ్బసం శాశ్వతంగా తగ్గిపోతుంది.

రు. 3-6-0, 5-12-0, 10-0-0 ల ధరలలో, 3, 6, 12 ఔన్సుల సీసాలు లభ్యమగును. కావలసినవారు

ఇంగ్లీషులో జాబులు వ్రాయాలి.

తయారుచేయువారు :

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,

కొల్హాపూర్.

స్టాకిస్ట్సు: మెసర్స్ అప్పా & కో.,

కెమిస్ట్సు, చైనాబజార్, మద్రాసు.

ఉబ్బసాన్ని పోగొట్టేందుకు
డాక్టర్ల మంచి మందు
శ్వాసహారి



పురోహిత్ శ్వాసహారి

DR. PUROHIT PHARMACY, KOLHAPUR.

అవితని ఏడిపించాలన్న బుద్ధిపుట్టింది. అదే నేను మొదటిసారి దానిదగ్గర బదులు పుచ్చుకోవడం.

## 2

పదిరోజులైంది. జీతాలు వచ్చేసేయి. మా ఆవిడ అప్పుమాట యింకా అడగలేదు. అసలు జీతాలొచ్చినట్టే దానికి తెలియదు. ఆ వేళ ఆఫీసుకి శలవు. మధ్యాహ్నం నేను పడుకుని లేచేసరికి సావిట్లో మా ఆవిడ, సుశీల ఏమిటో మాట్లాడుకుంటూ కూర్చున్నారు. నేను వాళ్లదగ్గరకు వెళ్ళి "ఏమండీ సుశీలగారూ! మొన్న మీ దగ్గర బదులు పుచ్చుకున్న అయిదురూపాయలు యివిగో తీసుకోండి" అని నోటు ఆవిడ కందిచ్చేను. "ఈ మధ్య నేను మీకు బదులివ్వలేదే. ఇదేమిటీ సొమ్ము?" అంది తెల్లబోయి నా వేపూ చూస్తూ. మా ఆవిడ మొహం మరీ తెల్లబోయింది. కళ్లు చెమ్మగిల్లేయి, నోటంట మాట రాలేదు. పాపం! అసలు బైట పడిపోయింది. నా మొహంలోని కొంటెతనం, దాని మొహంలోని ఏడుపు చిహ్నాలు చూసి సుశీల నిర్ఘాంతపోయి మాట్లాడకుండా వాళ్ళింటికి పోయినది. "ఇదేమిటీ బదులు తెచ్చిన సొమ్మిచ్చేస్తే సుశీల పుచ్చుకోదేమిటీ? పైగా తను మనకి సొమ్మివ్వలేదంటున్నాదికూడా! ఇది మరో గమ్మత్తుగా వుంది. పోనీ నువ్వే తీసుకెళ్ళి సొమ్ము సుశీలకిచ్చెయ్యి, నేను వీధిలో నిలబడేదేమిటి?" అన్నాను నవ్వు ఆపుకుంటూ.

"ఇంట్లోకొచ్చిన ప్రతి ఆడదానితో మాట్లాడడానికి సిగ్గెయ్యదూ? ఎవరేనా చూస్తే ఏమనుకుంటారు? మర్నాడెవరూ గుమ్మంలోకి రారు" అని కోపంతో మంచంమీద బోర్లాపడుకుంది. నిజంగా దానికప్పుడు నా మీద ఎంతకోపంవుందో చెప్పలేను.

"నీకే నా మీద అంత కోపమైతే యెట్లా చెప్పు. అసలు యిప్పుడు నీ కోపానికి కారణమేమిటి?" అని ఎంతో బ్రతిమాలేను. కాని లాభం లేకపోయింది. నా మీద కోపంతో తలనొప్పిగా వుందని మంచమెక్కి తరువాత జ్వరం వొచ్చిందని వారంరోజులదాకా నా చేత వంట చేయించింది. మా ఆవిడ అబద్ధాన్ని బైటపెట్టినందుకు నాకు విధించిన శిక్ష అది.

ఇప్పటికీ ఎప్పుడేనా మాటవరసకి మా ఆవిడతో "ఏమేవ్! వాళ్ళ సుశీల నడిగి పదిరూపాయలు బదులు తెద్దూ" అని హాస్యానికంటే; ఏడుపు మొహంతో మెటికలు విరుచుకుంటూ నా ముందరనుంచి వెళిపోతుంది.